


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 18-7-2025 పేజీలు : 12


## నార్నూర్ బ్లాక్ అభివృద్ధి కార్యక్రమాలు జాతీయ స్థాయిలో గుర్తింపు




- రాజ్యసభ టీవీ ఇంటర్వ్యూ లో నార్నూర్ బ్లాక్ లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మాట్లాడిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

10 లో...

## సఖి సేవలపై సమీక్ష

- అతివలకు ఆపద కాలంలో అండగా ఉండాలని ఆదేశం.
- సఖి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ.
- సఖి కేంద్రం ద్వారా పోలీసు సహాయం, న్యాయ సలహా, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, కౌన్సిలింగ్ సేవలు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .

10 లో...

## రైతులు ఉత్పత్తి చేసిన విత్తనాలను కొనుగోలు చేయాలి

12 లో...

# నెరవేరనున్న సొనాల మండల ప్రజల కల

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 17, (విజన్ ఆంధ్ర) గత కొన్ని సంవత్సరాలుగా ఆదిలాబాద్ జిల్లా సొనాల రోడ్డు (ఇచ్చోడ వైపు వెళ్ళే ప్రధాన రహదారి) ప్రమాదకరంగా మారింది... ప్రమాదాలు జరుగుతున్నా, వాహనాలు నడవడానికి కూడా వీలు లేనంత పరిస్థితి ఏర్పడింది. ఈ తరుణంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కృషితో, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ చొరవతో సొనాల రోడ్డుకు 1.80 కోట్లు మంజూరుకి సాధ్యమైంది.. రోడ్డు మరియు భవనాల మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి వెంటనే సి. ఈ .కి పంపించి వారం రోజుల్లో టెండర్లకు పిలుపునిచ్చి తొందరలోనే పనులు ప్రారంభించాలని తెలిపారని...ఈ సందర్భంగా సొనాల మండల ప్రజల చిరకాల కోరిక నెరవేరనున్న తరుణంలో దీనికి కృషి చేసినటువంటి మంత్రి కి, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సోనాల గ్రామస్తులు.



## తెలంగాణ రాష్ట్రంలో త్వరలో

# స్థానిక సమరం




నేలకొండపల్లిజులై17 విజన్ ఆంధ్ర ప్రతినిధి : త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ-సీ, ఎంసీపీ, ఎంపీటీసీ, గ్రామ సంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు. 6,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు-తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు- పేర్కొంది.

ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది.

9 లో...

## బోడుప్పల్ అభివృద్ధికి 3 కోట్ల నిధులు..

**మున్సిపల్ శాఖ ఇంజనీరింగ్ చీఫ్ భాస్కర్ రెడ్డికి మాజీ మేయర్ అజయ్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్ వినతి**



మేడిపల్లి,జూలై 17(విజన్ ఆంధ్ర) : పబ్లిక్ హెల్త్,మున్సిపల్ శాఖ ఇంజనీరింగ్ చీఫ్ భాస్కర్ రెడ్డిని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డిలతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కు మంజూరైనా 3 కోట్ల నిధులతో త్వరగా అభివృద్ధి పనులు చేపట్టేలా చూడాలని కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం



- మాజీ మంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- రూ. 6.20 కోట్ల పనులకు శంకుస్థాపన

4 లో...

## పారిశ్రామికవేత్తలుగా మహిళలు ఎదగాలి

- మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న విప్



వేములవాడ జులై 17 (విజన్ ఆంధ్ర) : మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, మహిళలు ఆర్థిక అభివృద్ధి తోనే దేశ ప్రగతి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. గురువారం వేములవాడ పట్టణంలో డిఆర్డిఏ, సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు...మహిళల సమైక్య సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజి, ఇటీవల మరణించిన మహిళా సంఘ సభ్యుల ప్రమాద బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు..

# సాగునీటి ప్రాజెక్టుల పురోగతి వివరాలు ఇవ్వండి

## -పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి, జులై 17 (విజన్ ఆంధ్ర): పాలకుర్తి నియోజకవర్గం లో వివిధ ప్రాజెక్టుల పనుల పురోగతి వివరాలను ఇవ్వాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే, శాసన సభ అంచనాల కమిటీ మెంబర్ మామిడాల యశస్విని రెడ్డి సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, నీటి పంపకాలు, చెరువుల పునరుద్ధరణ తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అధికారులు సాగునీటి వనరుల పైన ప్రాజెక్టు పైన వివరంగా తెలిపారు. రైతులకు సాగునీరు అందించడంలో అధికారులు విఫలం అయితే సహించేది లేదని హెచ్చరించారు. రైతులకు సాగునీటి సౌకర్యం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు. వ్యవసాయానికి జీవం లాంటి నీటి పంపకాలపై నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. చెరువులు, పంప్ హౌస్‌లు, కాలువలు తదితర నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను ప్రశ్నించారు. ఏ ప్రాంతంలో ఏ ప్రాజెక్టు ఏ దశలో ఉందో స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇంజినీర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయండి



స్టేషన్ ఘన్ పూర్, జూలై 17 (విజన్ ఆంధ్ర): ఈనెల 19న స్టేషన్ ఘన్ పూర్ నిర్వహించే మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ పిలుపునిచ్చారు. గురువారం ఇక్కడ జరిగిన ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 19వ తేదీన మండల కేంద్రంలోని అన్విక కన్వెన్షన్ హాల్ నందు బీ ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా హాజరు అవుతారని తెలిపారు.

## TGOs బోనాల కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్

నేడు నిజామాబాద్ జిల్లాలోని ఓల్డ్ కలెక్టరేట్ పరిధిలో ఆనవాయితీగా వస్తున్నటువంటి బోనాలకు నిజామాబాద్ జిల్లా గౌరవనీయులు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపిఎస్., గారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ ఆనవాయితీగా వస్తున్నటువంటి బోనాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. బోనాలు అనేవి మన తెలంగాణ సాంస్కృతికి , సాంప్రదాయానికి నిదర్శనం అని , మనం అమ్మవారికి పెట్టేటటువంటి నైవేద్యము ఎంతో పవిత్రతతో కలిగినదని, అమ్మవారు మన ప్రజలందరినీ ఆశీర్వదించాలని అందరికీ సుఖ సంతోషాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి..

### పి డి యస్ యూ ఆధ్వర్యంలో గర్ల్స్ హై స్కూల్ ముందు విద్యార్థుల నిరసన..

### రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న డీఈవో,ఎంఈఓ,ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయండి..



ఇల్లందు, జులై 17 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించకుండా చేపట్టిన బడిబాట కార్యక్రమంతో విద్యా లక్ష్యాలు నెరవేరకుండా ప్రభుత్వ విద్య విధ్వంసానికి గురవుతుందని పి డి యస్ యూ పట్టణ అధ్యక్షులు బి. సాయి,కోశాధికారి గంగాధర గణేష్ అన్నారు. పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇల్లందు పట్టణం లో గర్ల్స్ హైస్కూల్ వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం విద్యార్థులు పి డి యస్ యూ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి వరకు కేవలం ఒకే ఒక్కరు ఉపాధ్యాయులు ఉండి పాఠ్యాంశాలు బోధిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి ఉందని ఇద్దరు మాత్రమే టీచర్లు ఉన్న పాఠశాలు అనేక ఉన్నాయని వారు తెలిపారు. మూత్రశాలలు,మరుగుదొడ్లు ఉపయోగాలు లేని పాఠశాలలు,రక్షిత మంచినీళ్లు లేని పాఠశాలు,కంప్యూటర్లు లేని పాఠశాలలు ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పట్టింపు లేకుండా బడిబాట కార్యక్రమాలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రి లేని దుస్థితి ఉందని అంతేకాకుండా రాష్ట్రంలో 29 జిల్లాలలో డీఈఓ పోస్టులు లేవని 539 మండలాలలో ఎంఈఓ పోస్టులు కేటాయించకుండానే విద్యా సంవత్సరం ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులు లేరనే సాకుతో 2000 పాఠశాలలను మూసి వేస్తున్నారని సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వ పాఠశాలను మూసివేస్తే ప్రభుత్వ విద్యను ఎవరు కాపాడుతారని అన్నారు. రాష్ట్రంలో అనేక పాఠశాలలలో విద్యార్థినీలకు టాయిలెట్ సౌకర్యం లేవని ఇంతటి దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ పాలన ప్రజా పాలన ఏవిధంగా అవుతుందని వారు ప్రశ్నించారు. అప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మధ్యాహ్నం భోజన పథకంలో మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ఇల్లందు పట్టణ నాయకులు అబ్దుల్ గని, మహేష్, శ్రావణి, భార్గవి, కీర్తికా, సింధు,ఇందు, శ్వేత,నవ్య,దివ్య తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీలో చేర్పించండి.. కరపత్రాల ఆవిష్కరణ



స్టేషన్ ఘన్ పూర్: జూలై 17 (విజన్ ఆంధ్ర): నూతనంగా ఏర్పాటు చేసిన డిగ్రీ కళాశాలలో చేర్పించి మీ పిల్లలకు ఉన్నత చదువులు అందించాలని డిగ్రీ కళాశాల అధ్యాపకులు గురువారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకురాలు నవీన రాణి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఏర్పాటుచేసిన డిగ్రీ కళాశాలలో బిఏ( హెచ్ ఈపిపి), బీకాం (కంప్యూటర్స్), బీఎస్సీ (లైఫ్ సైన్సెస్), బిఎస్సి (ఫిజికల్ సైన్స్) ఈ నాలుగు కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనుభవము, అంకిత భావం, ఉన్నత విద్యార్హతలు కలిగిన అధ్యాపకులు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు చెప్పేందుకు సరిపడా సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో అన్ని మండలాలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎక్కువమంది పిల్లల్ని చేర్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పెంచేందుకు, సోషల్ మీడియా, మీడియాతో పాటు కరపత్రాలను కూడా గ్రామ గ్రామాన పంచనున్నట్లు తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులను స్థానిక డిగ్రీ కళాశాలలో చేర్పించేందుకు దోస్త్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాల కోసం 9705152280, 9701046411, 9032875355 నంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఏ.శ్రీనివాస్, ఏ.రవీంద్ర నాయక్, సిహెచ్. నరసింహులు, ఎం. శ్రీనివాసులు ఉన్నారు.

# తప్పిపోయిన పిల్లవాడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



స్టేషన్ ఘన్ పూర్, జులై 17 (విజన్ ఆంధ్ర): బుధవారం తప్పిపోయిన పిల్లవాడిని జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ పోలీసులు గురువారం తల్లిదండ్రులకు అప్పగించారు. స్థానిక సిఐ జి.వేణు తెలిపిన వివరాల ప్రకారం...8 సంవత్సరాల గుర్తుతెలియని బాలుడు మండలంలోని నమిలిగొండ గ్రామంలో తిరుగుతుండగా గ్రామస్తులు100 కి కాల్ చేశారు. 100 కానిస్టేబుల్స్ ఆ పిల్లవాడిని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి 5 గంటల సేపు మాట్లాడగా తన పేరు గణేష్, తల్లి పేరు పుష్పలీల అని చెప్పినట్లు సిఐ తెలిపారు. బుధవారం ఉదయం 6 గంటలకు ఇంటి నుండి బయలు దేరి సికింద్రాబాద్ లో ట్రైన్ ఎక్కి స్టేషన్ ఘన్ పూర్ లో దిగి ఆడుకుంటూ ఆడుకుంటు నమిలిగొండకు చేరుకొని చెరువులో ఈత కొట్టి ఊరిలోకి వెళ్ళగా వాళ్ళు పోలీస్ కీ చెప్పగా తనను తీసుకొని వచ్చారని చెప్పినాడు. మొబైల్ ఫోన్ లో లొకేషన్, స్కూల్ కి వెళ్లే ఏరియా ను చూపించగా హైదరాబాద్ లోని దుండిగల్ డబుల్ బెడ్రూమ్స్ లో ఉంటూ ఎస్సార్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నట్లు తెలిపాడు. పిల్లవాడు అందించిన వివరాల ఆధారంగా ఎస్సార్ నగర్ పిఎస్, దుండిగల్ పిఎస్ లకు ఫోన్ చేసి వాళ్ళ అడ్రస్ ను తెలుసుకొని హైద్రాబాద్ లోని దుండిగల్ కు సాయి చరణ్ అనే కానిస్టేబుల్ తో తప్పిపోయిన పిల్లవాడిని హైదరాబాద్ పంపించి గురువారం తల్లిదండ్రులకు అప్పగించినట్లు సిఐ వేణు తెలిపారు.

# పాతకోట యాదగిరికి తల్లోజు ఆచారి నివాళి

కల్వకుర్తి, జూలై 17 (విజన్ ఆంధ్ర): ఆమనగల్ పట్టణం బీసీ కాలనీకి చెందిన పాతకోట యాదగిరి మృతి చెందిన విషయం తెలుసుకుని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పరామర్శించారు. యాదగిరి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆయన, శోకసంతప్త కుటుంబాన్ని ఓదార్చారు. యాదగిరి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణిప్రార్థించారు

# ఆపరేషన్ కగార్ భయంతో లొంగిపోతున్న నక్సల్స్.. జననాట్య మండలి వ్యవస్థాపకుడు మాల సంజీవ్,భార్య దీనా ల లొంగుబాటు

ఎల్బీనగర్ విజన్ ఆంధ్ర జూలై 17 : తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టు ఉద్యమం ఆపరేషన్ కగార్‌తో అస్తమిస్తోంది.అందుకు ఉదాహరణ జననాట్యమండలి వ్యవస్థాపకుడు మాల సంజీవ్,భార్య దీనాల లొంగుబాటు అని రాచకొండ కమిషనర్ జి సుధీర్ బాబు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.. కేంద్ర ప్రభుత్వం చేపట్టినహా“ఆపరేషన్ కగార్”హాఫలితంగా మావోయిస్టు నేతలు ఒక్కొక్కరిగా ఆయుధాలు విడిచి ప్రజా జీవనంలోకి అడుగుపెడుతున్నారని.వీరిద్దరూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దండకారణ్య ప్రాంతాల్లో మావోయిస్టు చారిత్రక ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించారని, ప్రత్యేకంగా సంజీవ్, ప్రముఖ ప్రజా గాయకుడుహా దివంగత గద్దర్‌తో కలిసి జననాట్య మండలిని స్థాపించి, ఆయుధపరంగా కాకుండా కళా రూపంలో విప్లవాన్ని వ్యాప్తి చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారని,అనంతరంహాదండకారణ్యం స్పెషల్ జోనల్ సెక్రటరీగా కీలక బాధ్యతలు నిర్వహించారని వివరించారు. మాల సంజీవ్ఏలెంగు దాదా ఏఅశోక్ పోలీస్ ఎదురుకాల్పులలో రెండుసార్లు తప్పించుకున్నారని, పెరుగుల పార్వతి ఏ బొంతల పార్వతి ఏ దీనా నల్లమల ప్రాంతంలోని పీపుల్స్ వార్ గ్రూపులో అప్పర్ ప్లాట్ యు దళం లో చేరారని 1998 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యురాలుగా జననాట్యమండలిలో పనిచేశారని, 2004 ఏఓబి లో అసిస్టెంట్ కమాండెంట్ గా, 2007వ సంవత్సరంలో దండకారణ్య జోన్ లోకి చైతన్య నాట్యమంచ్ లో చేరి మాల సంజీవును వివాహం చేసుకున్నారని పేర్కొన్నారు.దీనా 2017 సంవత్సరంలో పోలీసులు ఎదురుకాల్పులలో తప్పించుకుందని తెలిపారు.

ఆపరేషన్ కగార్ ప్రభావం: మావోయిస్టు వర్గాల్లో భయాందోళన:

2024 జనవరిలో ప్రారంభమైనహాఆపరేషన్ కగార్హాద్వారా కేంద్రం మావోయిస్టులపై ఉక్కుపాదం మోపుతుంది. ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకుహా85 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారు,హావందల సంఖ్యలో లొంగిపోయారు. వేల సంఖ్యలో జవాన్లు ఇందులో పాల్గొంటుండగా, మావోయిస్టుల నివాస స్థావరాలు ధ్వంసం చేయడం, ఆర్థిక వనరులను అందకుండా చేయడం వంటి చర్యల ద్వారా వారిని అన్ని విధాలుగా అరికడుతున్నారు.

ఈ క్రమంలో మావోయిస్టు నేతలు ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో కుంగిపోతూ, జీవించాలంటే లొంగిపోవడమే మార్గమని అంగీకరిస్తున్నారు. ఉద్యమ బలహీనత స్పష్టంగా కనిపిస్తోంది.అందుకు ఈ లొంగుబాటు లు ఉదాహరణ లుగా ఉన్నాయ్..



గురువారం మధ్యాహ్నం రాచకొండ పోలీస్ కమిషనర్హాసుధీర్ బాబుహావీరిద్దరిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఇది ఆకస్మిక పరిణామం కాదని, రెండు రోజుల క్రితం రామగుండం పోలీసులకు లచ్చన్న,అంకుబాయి లొంగిపోయారని,మావోయిస్టు పార్టీ పతనానికి ఈ లొంగుబాటులు అద్దం పడుతున్నాయని అన్నారు.వీరిద్దరి పై రివార్డ్ లు 40లక్షల రూపాయలు ఉందని అన్నారు..ఈ లొంగుబాటు లను చూసి మరోసారి మా స్లోగన్ “పోరు వద్దు.. ఊరు ముద్దు”అనే పిలుపు ను పునరుద్ఘాటిస్తున్నామన్నారు..

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**-జిల్లా వైద్యాధికారి మల్లికార్జున రావు**



జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని జిల్లా వైద్య అధికారి మల్లి కార్జున రావు అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం చేపట్టిన వన మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఫీవర్ సర్వే, డయోరియ ప్రోగ్రాం,టీబీ ముక్త్ భారత్ వంటి కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేసారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధి కారులు డాక్టర్ కమల్ హాసన్, డాక్టర్ స్రవంతి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్ కిషన్, సూపర్వైజర్లు సుజన,రజని, సులోచన,వైద్య సిబ్బంది, ఎంపిహెచ్ ఓలు ఏసీ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మిత్తరి పాండరి తదితరులు పాల్గొన్నారు.

## విపత్తును ఎదుర్కోవడంలో “ఆపద మిత్ర” వాలంటీర్లు ముందుండాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





కరీంనగర్, జూలై 17 (విజన్ఆంధ్ర ప్రతినిధి): ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే విపత్తుల నుండి ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రెవెన్యూ శాఖ విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో 142 మంది డిగ్రీ విద్యార్థులు, ఎన్.సి.సి వాలంటీర్లకు బీసీ స్టడీ సర్కిల్లో 12 రోజులపాటు ఆపదమిత్ర శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆపదమిత్ర వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రమాదాలు ఎదుర్కొనేందుకు గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వరంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు మొదటి విడతలో ఆపద మిత్ర శిక్షణ ఇచ్చామని తెలిపారు. రెండో విడతలో డిగ్రీ విద్యార్థులు, ఎన్.సి.సి వాలంటీర్లు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారన్నారు. శిక్షణలో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రతి విపత్తునూ ఎదుర్కొనే విధంగా శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఆపదమిత్ర వాలంటీర్లు ముందుండి ప్రజల ప్రాణాలను రక్షించాలన్నారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. రానున్న రోజుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడంలోనూ ఆపద మిత్రులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం కు ఘున స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు

జనగామ జూలై 17 (విజన్ ఆంధ్ర ) గురువారం రోజున జనగామ కు వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం శ్రీవాస్తవ గుప్త కు ఘున స్వాగతం బలికిన బిజెపి శ్రేణులు జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ సుందరీకరణ చేయాలి అని గోదావరి ఎక్స్ప్రెస్ కోణార్క్ ఎక్స్ప్రెస్ శాతవాహన ఎక్స్ప్రెస్ చార్మినార్ ఎక్స్ప్రెస్ లాంటి ట్రైన్లు జనగామ జిల్లా కేంద్రం అయింది కాబట్టి హాల్టింగ్ ఇవ్వాలని కోరారు మూడో ప్లాట్ఫామ్ ఎక్స్టెండ్ చేయాలని రైల్వే స్టేషన్ అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడక,సాగుతున్నందువలన దయచేసి అట్టి పనులను పరిశీలించి తొందరగా పూర్తి చేయాలని జనగామ జిల్లా ప్రజల తరుపున తెలపడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ పట్టణ అధ్యక్షులు బొమ్మ కంటి అని ల్ సిటీ జనరల్ సెక్రటరీ పెద్దోజు జగదీష్, కేశపురం రవి తోకల హరీష్ దూసరి శివకృష్ణ మరియుకాసుల శ్రీనివాస్ పాల్గొన్నారు



## దశాబ్ద కాలంగా పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులకు న్యాయం చేయాలి: డిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

కరీంనగర్, జూలై 17 (విజన్ఆంధ్ర ప్రతినిధి): దశాబ్ద కాలంగా పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులకు న్యాయం చేయాలని డిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కోరారు. ఇదే అంశంపై ఎమ్మెల్సీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిపిసిసి ఇన్చార్జ్ అద్దంకి దయాకర్ కు వినతిపత్రం అందచేసినట్లు డిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఒక ప్రకటలో తెలిపారు. దాదాపు దశాబ్ద కాలానికి పైగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్న నిత్యం ప్రజా సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతం కోసం శ్రమించిన పార్టీ క్రియాశీలక కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.పార్టీ కోసం కష్టపడిన క్రియాశీలక కార్యకర్తల రాజకీయ ఎదుగుదలకు సహకరించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థ గత పునర్నిర్మాణ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిపిసిసి ఇన్చార్జ్ అద్దంకి దయాకర్ కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో ఎన్.ఎస్.యు.ఐ నుండి ప్రస్తుత డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతూ గతంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా, మాజీ సింగిల్ విండో చైర్మన్ గా, మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీలో దాదాపు రెండు దశాబ్దాల నుండి కష్టపడుతున్న తన కష్టాన్ని గుర్తించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి, అవకాశం కల్పించాలని కోరుతూ ఎమ్మెల్సీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిపిసిసి ఇన్చార్జ్ అద్దంకి దయాకర్ కు దరఖాస్తు అందించినట్లు డిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.



# బోనాల పండుగ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న తెల్ల హరికృష్ణ



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 17: కూకట్ పల్లి మూసాపేట్ గుడ్ షెడ్ రోడ్ లోని శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా బోనాల జాతర కు ఆలయ చైర్మన్ తూము మనోజ్ కుమార్ పటేల్ ఆహ్వానం మేరకు గురువారం ఉదయం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృప కటాక్షలకు పాత్రులైన తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తూము శైలేష్, తూము ధీరేష్ కుమార్ పటేల్, తూము ప్రణవ్ పటేల్, భువన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 17: ఆషాడమాస బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని మూసాపేట్ లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ, పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం కమిటీల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఆలయ చైర్మన్ ఆర్కె ఎల్లేష్ యాదవ్. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం దేశంలోనే మనదైన ప్రత్యేకత అని అన్నారు. బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందడం వందల ఏండ్ల నుండి వస్తున్న సంస్కృతిక సంప్రదాయ పరంపర భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని అన్నారు. అమ్మవారి చల్లని దీవెనలతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరనన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్



గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు జోజోమ్మ, ఐఎన్ టియూసి అధ్యక్షులు నరసింహ యాదవ్, తూము మనోజ్, తూము శైలేష్, రాము, టీంకు, తోట రాజు, సప్పిడి భాస్కర్, మల్లేష్ యాదవ్, సప్పిడి వినీత్, కర్రేమ్మ, సప్పిడి జగన్, వినోద్, సంతోష్, అఖిలేష్, శ్రీను, ఆలయకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిట్టపల్లి లో మూడు లక్షల 50 వేల రూపాయలతో బోరు ఏర్పాటు



ఐరాల, జులై 17 : చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, పుల్లూరు పంచాయతీ, మిట్టపల్లి హెచ్ డబ్ల్యు గ్రామంలో, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆదేశాల తొ జడ్పీ నిధులు, ఐరాల జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు మూడు లక్షల 50 వేలు రూపాయలు వ్యయంతో ఐరాల మండల అధ్యక్షులు గంగారావు హరిబాబు నాయుడు సహకారంతో నీటి బోరు కు సంబంధించి పరికరాలను అమర్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ఈ నందకుమార్, పుల్లూరు పంచాయతీ సర్పంచ్ మణిరత్నం, పీజీ .ఆనంద్, ఈ. ఎ సురేష్, బోర్ మోటర్ మెకానిక్ జై కృష్ణ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# "గాజులపల్లె గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

తవణంపల్లి, జులై 17 ( విజన్ ఆంధ్ర ) : పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లె మండలం, గాజులపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గురువారం ప్రారంభించారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా

పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ చేతుల మీదుగా గాజులపల్లె గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అంతకుముందు గాజులపల్లెలో ఎమ్మెల్యేకు మండల నాయకులు, స్థానిక నాయకులు పూలమాలలు, దుశ్శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ప్రజలతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మధు కుమార్ యాదవ్, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ



చైర్మన్ భాస్కర్ నాయుడు, తవణంపల్లి క్లస్టర్ ఇంఛార్జ్ సునీల్ చౌదరి, మోహన్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, కొండ్రాజుకాలువ సర్పంచు పరంధామ నాయుడు, నాయకులు ప్రవీణ్ కుమార్, పట్నం గోపి, తవణంపల్లె మండల మహిళ అధ్యక్షురాలు చిట్టెమ్మ, మాజీ జెడ్పీటీసీ కోదండయ్య మరియు మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి-రేగా

కరకగూడెం జూలై,18(విజన్ ఆంధ్ర): బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలు విజయవంతం చేయగలరని పినపాక మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రకటనలో తెలిపారు.శుక్రవారం రోజు మధ్యాహ్నం12:00 గంటలకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల మాతృ వియోగం చెందిన భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుని పరామర్శించి వారి మాతృమూర్తి రేగా లక్ష్మీ నర్సమ్మకి నివాళులు అర్పించడానికి మండలంలోని రేగా కాంతారావు స్వగృహమైన బట్టుపల్లి గ్రామానికి వస్తున్నారని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,నాయకుడు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని తెలియజేశారు.



# రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

**-మాజీ మంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**-రూ. 6.20 కోట్ల పనులకు శంకుస్థాపన**

జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు దేశానికే తలమానికమని, మాజీ మంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం రఘునాథపల్లి మండలంలోని పతేషాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ప్రజలనిద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర మాత్రమే అవుతుందని, అయినప్పటికీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఇంటింటికి ఉచిత విద్యుత్తు,రేషన్ కార్డులు,సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు,మహాలక్ష్మి పథకం కింద ఫ్రీ బస్సు,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. ఇబ్రహీంపురం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించే ఆరోగ్య ఉప కేంద్రాన్ని, అదేవిధంగా రూ. 6 కోట్లతో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నిడికొండ నుండి కిలాషాపురం వరకు ఏర్పాటు చేసే బీటీ రోడ్డు పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. అనేక సంక్షేమ పథకాలతో పాటుగా రైతు సంక్షేమానికి



రైతుబంధు, రుణమాఫీ,సాగునీటిని అందించి కృషి చేస్తుందని చెప్పారు. ఇందులో భాగంగానే కాలువల ఆధునీకరణ,నీటి విడుదల చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో రూ.3.10 కోట్ల మందికి 35 వేల కోట్లు ఖర్చుతో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్న ఘనత కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ప్రభుత్వానికి ఇంకా సమయం ఉందని,బిఆర్ఎస్ చెప్పే తప్పుడు మాటలను నమ్మవద్దని ఆయన సూచించారు. రాష్ట్రానికి రూ. 8 లక్షల కోట్లు అప్పు ఉంది, అయినా సంక్షేమ పథకాలను ఎక్కడ ఆపకుండా ఒకదాని వెంట మరొకటి చేపడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. అనంతరం శిలా షాపూర్ రోడ్డులోని కె.ఎన్.ఎన్ గార్డెన్లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కడియం 528 ఆహార భద్రత కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు,తహసీల్దార్ ఫణి కిషోర్, సీన్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఆర్ఐలు రవీందర్, శరత్చంద్ర,నిడిగొండ పిఏసిఎస్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మల్లికార్జునరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టం భాస్కర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎండి. భాష మియా, కోళ్ల రవి,మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్,గాదె మహేందర్ రెడ్డి, గౌరిగ రవి,నామాల బుచ్చయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్, వర్గ యువజన విభాగం నాయకులు నీలం యువరాజ్,



## పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## పారుపల్లి లో విస్తృత పర్యటన

## డిఎంహెచ్ఓ అన్న ప్రసన్న కుమారి

ముత్తారం,జులై 18(విజన్ ఆంధ్ర) : గురువారం ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ఆదేశాలతో డాక్టర్ అమరేందర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ లో డాక్టర్ అన్న ప్రసన్న,జిల్లా క్షయ అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి,ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్,జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీరాములు,జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ వాణిశ్రీ క్యాంపును సందర్శించారు.దీనిలో భాగంగా జీరో టు ఫైవ్ ఇయర్స్ పిల్లల డ్రాప్ అవుట్ వెరిఫికేషన్ నిర్వహించారు.గ్రామంలో ఆంటీ లార్వా రిమూవ్,శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత గవర్నమెంట్ డెలివరీ,టీబి కేసెస్ ఫాలో అప్ ఫీవర్ కి ఎస్ ఎస్ వెరిఫికేషన్ చేశారు.ఈ క్యాంపులో 82 మందికి ఓపి చూడగా 12 మంది రక్త నమూనాల సేకరించి అందరికీ ఆరోగ్య విద్యా బోధన చేయడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రేస్మని,శ్రీనివాస్, రామ,స్వప్న,సంధ్య,విజయ ఉన్నారు.

# ప్రజలకు ఆపద సమయాలలో మొదటి ఆపద్బాంధవుడు పోలీసు

**డయల్ 100 లోని పెట్రో కార్ మరియు బ్లూ కోర్ట్ సిబ్బందికి సిపిఆర్, అత్యవసర సమయాలలో స్పందించేందుకు శిక్షణ.**

**ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలగకుండా ప్రథమ చికిత్స పై నిష్ణాతులైన డాక్టర్లచే ఒకరోజు శిక్షణ కార్యక్రమం.**

**ఆపద సమయాలలో సిపిఆర్ ఎప్పుడు చేయాలి, ఎందుకు చేయాలి? ఎలా చేయాలి, అనే అంశాలపై పూర్తి శిక్షణ.**

**కరెంట్ షాక్ తగిలిన, పాము కాటు జరిగిన, అగ్ని ప్రమాదం జరిగిన, రోడ్డు ప్రమాదం జరిగిన సందర్భాలలో చేయవలసిన ప్రథమ చికిత్సలపై శిక్షణ**

**రెండు విడతలలో పాల్గొననున్న 120 పోలీసు సిబ్బంది.**

**ఆదిలాబాద్ జిల్లా, జూలై 17 :-** ఆపద సమయాలలో ఆపద్బాంధవుడుగా సంఘటనా స్థలాలకు మొదటగా చేరుకుని విధులను నిర్వర్తించే పోలీసుకు ప్రథమ చికిత్సలపై పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి దూర దృష్టికి ఈరోజు శ్రీకారం తో సిబ్బందికి ఈరోజు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం రెండు విడుదలగా ఐదుగురు నిష్ణాతులైన డాక్టర్లచే బ్లూ కోర్ట్ డయల్ 100 పెట్రో కార్ సిబ్బందికి ప్రధాన చికిత్సలపై శిక్షణ అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీసులు ముందుండి సంఘటనా స్థలాలకు చేరుకుని ఉంటారని ఆ సందర్భంలో ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా సిబ్బంది ఆపగలకే శక్తి ఉంటుందని దానికి అనుగుణంగా ప్రథమ చికిత్సలపై శిక్షణను అందించి తమ వంతు ప్రయత్నాన్ని చేయాలని సూచించారు. మొదటగా శిక్షణను అందించే కార్యక్రమాలలో సిపిఆర్ ముఖ్యమైనదని, సిపిఆర్ ఏ సమయంలో చేయాలి, ఎలా చేయాలి, ఎంత సమయం వరకు చేయాలి అనే అంశాలపై డాక్టర్లచే డెమో కార్యక్రమాన్ని నిర్వహించి సిబ్బందికి శిక్షణ అందించారు. అదేవిధంగా ఎలక్ట్రిక్ షాక్ కలిగిన సందర్భంలో చేయవలసిన ప్రధాన చికిత్స పై, పాము కాటు జరిగిన సందర్భంలో చేయవలసిన ప్రథమ చికిత్స పై, అగ్ని ప్రమాదం జరిగిన సందర్భంలో చేయవలసిన ప్రథమ చికిత్సలపై నడుచుకోవలసిన తీరులపై శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు అనుకోకుండా సంభవించినప్పుడు ప్రాణ నష్టం తగ్గించడానికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా పరిశీలించి నేర్చుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో వైద్యులను సహాయానికి పిలిచి, సహాయం వచ్చే సమయంలోపు ఇలాంటి ప్రథమ చికిత్సలను అవసరం వరకే చేయాలని, ఖచ్చితంగా శిక్షణ తీసుకున్న వారే సరైన పద్ధతిలో సిపిఆర్ చేసి బాధితులని బ్రతికించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపిఎస్, ఏఆర్ డిఎస్పి ఇంద్ర వర్ధన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి, శిక్షణను అందించనున్న డాక్టర్లు అనేస్తీషియ స్పెషలిస్ట్ మహేందర్ మరియు సతీష్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్, డయల్ 100 బ్లూ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**› లింగాపూర్ మోడల్ స్కూల్లో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం ఉత్సవాలు..**

**› మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.సదానందం.**

గోదావరిఖని జూలై–17 (విజన్ ఆంధ్ర) నైపుణ్యం లేకాపోతే శూన్యం. విజయం కోసం యువత వినూత్నమైన , వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని, లింగాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.సదానందం అన్నారు. అంతర్గాం మండలంలోని లింగాపూర్ మోడల్ స్కూల్లో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం ఉత్సవంగా జరిగింది. డ్రాయింగ్ పోటీలు ర్యాలీ తదితర కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.సదానందం మాట్లాడుతూ...యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటస్వామి, రాజ్ కుమార్, ఒకేషనల్ టీచర్ సౌజన్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

యాదాద్రి జులై 17 వలిగొండ (విజన్ ఆంధ్ర) వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ కవి రెబ్బ మల్లికార్జున్ వలిగొండ శాఖ గ్రంథాలయానికి పుస్తకాలను గురువారం రోజున విరాళంగా అందజేశారు. రెబ్బ మల్లికార్జున్ రచించి, ఇటీవల ఆవిష్కరించిన పుస్తకం పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచార్య డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య జీవితచరిత్ర తోపాటు, ఇతర తెలుగు సాహిత్య పుస్తకాలను గ్రంథాపాలకుడు పిట్టల ఆంజనేయులుకు అందజేశారు. కవి రెబ్బ మల్లికార్జున్ మాట్లాడుతూ ఈ పుస్తకాలు పలుపోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు, పాఠశాల, కళాశాల స్థాయి విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని ఈ సదావకాశాన్ని అందరూ వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముత్యాల స్వామి, మచ్చ సాయితేజ, రెబ్బ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీఓ

యాదాద్రి జులై 17 వలిగొండ (విజన్ ఆంధ్ర) వలిగొండ మండలంలోని వెలువర్తి.మొగిలిపాక.కేర్చిపల్లి. పులిగిల్ల.కంచనపల్లి. దాసిరెడ్డిగూడెం. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను.సానిటేషన్.ఉపాధి హామీ పనులను ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల త్వరతగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఉపాధి హామీలో భాగంగా ఇంటింటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు పాల్గొన్నారు



## గుడుంబా అమ్మిన వ్యక్తులను బైండోవర్

ముత్తారం,జులై 18(విజన్ ఆంధ్ర):ముత్తారం మండలంలోని రామకృష్ణాపూర్,ఖమ్మంపల్లి, జిల్లాలపల్లె,మచ్చుపేట గ్రామాల్లో నాటు సారాయి అమ్ముతున్నారు అనే నమ్మదగిన సమాచారం మేరకు అనుమానిత వ్యక్తుల ఇండ్ల వద్ద ఎక్సైజ్ అధికారులు సోదరులు నిర్వహించారు.ఈ దాడిలో అమ్ముతూ పట్టుబడిన సిద్ద రాజేశ్వరి,నల్లాల నందు,నక్క రమేష్,నలిమేల ప్రసాద్ లను ముత్తారం తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఎదుట లక్ష రూపాయల పూచికత్తో బైండ్ ఓవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎవరైనా నాటు సారాయి అమ్మిన,తయారుచేసిన,సరఫరా చేసిన కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ అన్నారు.



## అమరుల స్మారక స్థూపాలు ఆవిష్కరణ సభ విజయవంతం..

**సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా చంద్ర అరుణ నాయిని రాజు వెల్లడి..**

ఇల్లందు, జూలై 17 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందుఅమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను విజయవంతం చేసిన ప్రజలకు,విప్లవ శ్రేణులకు, పాత్రికేయ మిత్రులకు, ఆర్థికంగా, హార్థికంగా సహకారాన్ని అందించిన అన్ని వర్గాల ప్రజానీకానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు చంద్ర అరుణ,నాయిని రాజు జిల్లా సహాయ కార్యదర్శి, విప్లవ అభినందనలను తెలియజేశారు. గురువారం ఎల్లన్న ట్రస్ట్ భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, నేడు దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు ఎర్రజెండా లేకుండా చేస్తామని కలలుగంటున్న నేపథ్యంలో పీడిత ప్రజల కోసం పనిచేసిన త్యాగమూర్తుల జ్ఞాపక స్మృతి చిహ్నాలను చారిత్రాత్మకంగా నిలిపి భవిష్యత్ తరాలకు సజీవ సాక్ష్యాలుగా నిలిపేందుకు అమరుల స్మారక స్థూపాలు




నిలుస్తాయని వారు తెలిపారు. అమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను విజయవంతం చేసిన ఇల్లందు ప్రాంత ప్రజానీకానికి విప్లవ జేజేలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, ప్రజాపంథా జిల్లా నాయకులు బుర్ర వెంకన్న,ఆర్ బోసు, ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న, పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ప్రజాపంథా ఇల్లందు పట్టణ నాయకులు వేముల గురునాథం తదితరులు పాల్గొన్నారు.




# పంజుగుల పాఠశాలలో కల్వకుర్తి అవోపా సేవా కార్యక్రమం

కల్వకుర్తి, జూలై 17 (విజన్ ఆంధ్ర ): కల్వకుర్తి మండలం పంజుగుల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 70 మంది విద్యార్థులకు అవోపా కల్వకుర్తి యూనిట్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అవోపా అధ్యక్షుడు పాపిశెట్టి సతీష్ గుప్తా సారధ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ ఎల్లయ్య గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అవోపా జనరల్ సెక్రటరీ యాద శోభన్ బాబు, సీనియర్ సభ్యులు గాదె కుమారస్వామి, గాదె ఉమాదేవి, పోల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.

## YRM కాలేజీలో గోరింటాకు సంబరాలు

### ఉత్సాహంగా పాల్గొన్న కాలేజీ విద్యార్థులు



కల్వకుర్తి ,జూలై 17 ( విజన్ ఆంధ్ర): కల్వకుర్తి YRM జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆయుర్వేదిక ప్రాధాన్యత కలిగిన ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ విద్యార్థినులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మేకల రాజేందర్ మాట్లాడుతూ, "ప్రతి సంప్రదాయం వెనుక శాస్త్రీయమైన దృక్పథం ఉంటుంది. వర్షాకాలంలో చేతులు నీటిలో నానడం వల్ల అనారోగ్యం వచ్చే అవకాశం ఉండటంతో గోరింటాకు ఉపయోగపడుతుంది" అని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సదానందం గౌడ్, అధ్యాపకులు ప్రవల్లిక, సంధ్యారాణి, యాదయ్య, నవీన్, బాలరాజు, రామకృష్ణ, ప్రభాకర్, ఈదమయ్య, శ్రీశైలం, వెంకటయ్య, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న అచ్చంపేట ఎన్టీఆర్ స్టేడియంలో మహిళా శక్తి సంబరాలు బహిరంగ సభ

### టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట జూలై 17( విజన్ ఆంధ్ర) ఈనెల 21న అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని టిపిసిసి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు 21వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే బహిరంగ సభకు రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క దామోదర్ రాజనర్సింహ జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి , కల్వకుర్తి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ కుచ్చుకుల్లా దామోదర్ రెడ్డి అదేవిధంగా జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తదితరులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు ఈ బహిరంగ సభలో ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు భారీ ఎత్తున ఈ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని అచ్చంపేట నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, రైతులు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు

# టిజి వెంకటేష్ ఆగడాలను అరికట్టండి



అనంతపురం జూలై 17 (విజన్ ఆంధ్ర): భారత ప్రభుత్వం యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నిషా ముక్త్ యువ భారత్ అనే కార్యక్రమం ఉత్తరప్రదేశ్ లోని హిందూ మతానికి ప్రసిద్ధి తీర్థయాత్రగా పేరుగాంచిన వారణాసిలో గురువారం నుంచి రోజులపాటు సమావేశానికి ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా గుంతకల్లు ప్రాంతానికి చెందిన ఆ నలుగురు సేవాసమితి అధినేత మంజుల వెంకటేశ్ కు ఆహ్వానం అందినట్లు సమాచారం. ఈ సందర్భంగా మంజుల వెంకటేష్ మాట్లాడుతూ వారణాసిలో నాలుగు రోజులపాటు జరిగే నిషా ముక్త్ యువభారత్ వికసిత భారత్ 2047 కార్యక్రమానికి ఆ నలుగురు సంస్థ ను భారత ప్రభుత్వం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి దేశవ్యాప్తంగా దాదాపు అరవై ఆధ్యాత్మిక మరియు స్వచ్ఛంద సేవా సంస్థల నుండి యువ సామాజిక సేవా కార్యకర్తలను 300 మందిని ఎంపిక చేశారని అందులో తమ సంస్థ ను ఎంపిక చేయడం చాలా ఆనందంగా ఉందని మంజుల వెంకటేష్ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొదటి రోజు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొంటారని మంజుల వెంకటేష్ అన్నారు. తమ సంస్థను ఎంపిక చేసిన భారత ప్రభుత్వానికి అదేవిధంగా మై భారత్ రాష్ట్ర కోఆర్డినేటర్ బి సాటి భరత్ కు ప్రత్యేక ధన్యవాదాలు మంజుల వెంకటేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆ నలుగురు సేవాసమితి ఉపాధ్యక్షులు ఏపీ చక్రపాణి, జోజోడే రవీంద్ర, ముండ్ల కేశవ, కురువ పురుషోత్తం తదితరులు వారణాసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిషా ముక్త్ కు 'ఆ నలుగురు' సంస్థ ఎంపిక




అనంతపురం జూలై 17 (విజన్ ఆంధ్ర): భారత ప్రభుత్వం యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నిషా ముక్త్ యువ భారత్ అనే కార్యక్రమం ఉత్తరప్రదేశ్ లోని హిందూ మతానికి ప్రసిద్ధి తీర్థయాత్రగా పేరుగాంచిన వారణాసిలో గురువారం నుంచి రోజులపాటు సమావేశానికి ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా గుంతకల్లు ప్రాంతానికి చెందిన ఆ నలుగురు సేవాసమితి అధినేత మంజుల వెంకటేశ్ కు ఆహ్వానం అందినట్లు సమాచారం. ఈ సందర్భంగా మంజుల వెంకటేష్ మాట్లాడుతూ వారణాసిలో నాలుగు రోజులపాటు జరిగే నిషా ముక్త్ యువభారత్ వికసిత భారత్ 2047 కార్యక్రమానికి ఆ నలుగురు సంస్థ ను భారత ప్రభుత్వం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి దేశవ్యాప్తంగా దాదాపు అరవై ఆధ్యాత్మిక మరియు స్వచ్ఛంద సేవా సంస్థల నుండి యువ సామాజిక సేవా కార్యకర్తలను 300 మందిని ఎంపిక చేశారని అందులో తమ సంస్థ ను ఎంపిక చేయడం చాలా ఆనందంగా ఉందని మంజుల వెంకటేష్ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొదటి రోజు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొంటారని మంజుల వెంకటేష్ అన్నారు. తమ సంస్థను ఎంపిక చేసిన భారత ప్రభుత్వానికి అదేవిధంగా మై భారత్ రాష్ట్ర కోఆర్డినేటర్ బి సాటి భరత్ కు ప్రత్యేక ధన్యవాదాలు మంజుల వెంకటేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆ నలుగురు సేవాసమితి ఉపాధ్యక్షులు ఏపీ చక్రపాణి, జోజోడే రవీంద్ర, ముండ్ల కేశవ, కురువ పురుషోత్తం తదితరులు వారణాసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఇద్దరు గంజాయి నిందితుల రిమాండ్.




బాన్సువాడ జులై 17 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గురువారం ఇద్దరు గంజాయి నిందితులను రిమాండ్ చేసినట్లు బాన్సువాడ ఎక్సైజ్ సి.ఐ యాదగిరి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. నిజామాబాద్ ఎక్సైజ్ ప్రొబిషన్ కమిషనర్ సోమిరెడ్డి, కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి ఆదేశాల మేరకు బాన్సువాడ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో డి టి ఎఫ్ కామారెడ్డి, బాన్సువాడ ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో నిజాంసాగర్ మండలంలో చేసిన దాడుల్లో నర్సింగ్ రావు పల్లి చౌరస్తా, మమ్మద్ నగర్ గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులు గంజాయి తో పట్టు బడినట్లు సి.ఐ తెలిపారు. నర్సింగ్ పల్లి చౌరస్తాలో హుషికేశ్ వద్ద 9:30 కిలోలు గంజాయి, స్కూటీ, మొబైల్ ఫోన్, మమ్మద్ నగర్ శివారులో నాలుగు కిలోల గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనపరచుకున్నట్లు ఎక్సైజ్ సీ.ఐ వెల్లడించారు. ఈ దాడుల్లో కామారెడ్డి జిల్లా డిటిఎఫ్ సీ.ఐ సుందర్ సింగ్, బాన్సువాడ ఎక్సైజ్ సి.ఐ యాదగిరి రెడ్డి, ఎస్సై. శ్రావణ్ కుమార్, కానిస్టేబుళ్లు శ్రీకాంత్, నాగరాజ్, సందీప్, రూపేష్, విజయ్, నవీన్ రెడ్డి, తమోసి, అభిషేక్, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్స్,నోటు పుస్తకాలు,ఆట వస్తువులు పంపిణీ

## ఆధార్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం- కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు




కరకగూడెం,జులై 18(విజన్ ఆంధ్ర):గురువారం ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ ఆధ్వర్యంలో కరకగూడెం మండలంలోని గొల్లగూడెం,కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాగ్స్,నోటు పుస్తకాలు,ఆట వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై పివిఎన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవిజ్ఞాన ఉపాధ్యాయులు అభ్యసించడం వలన విద్యార్థులు ప్రతి రంగంలో ముందుంటున్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు ఉజ్వల భవిష్యత్తు అందించాలని, విద్యార్థులు మంచి మార్గంలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.సమాజ సేవలో ఎనలేని సంతృప్తి దాగివుంటుందని ప్రతీ ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని పేర్కొన్నారు.విద్యార్థుల కోసం ఆధార్ స్వచ్ఛంద సంస్థ చేసిన సేవ అభినందనీయమని ప్రసంసించారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు ఎస్సై సంస్థ నిర్వహకులు రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటర్లు విజయ్,సురేష్,ప్రధాన ఉపాధ్యాయులు నాగేశ్వరావు,రాధ,శ్రీను,సంస్థ సభ్యులు బట్ట బిక్షపతి,గుడ్ల రంజిత్,ఇర్ప కుశేలుడు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## అమెరికా లోని చార్లేట్ లో జరిగిన వైఎస్ఆర్సిపి ఎన్ఆర్ఐ మీటింగ్ లో పాల్గొన్న సందీప్ రెడ్డి

బద్వేలు, జూలై 17 (విజన్ ఆంధ్ర) కడప జిల్లా పోరుమామిళ్ల కు చెందిన వైఎస్ఆర్ సిపి నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి కుమారుడు ఇండియన్ అమెరికన్ ఫుట్బాల్ కెప్టెన్ పోతిరెడ్డి సందీప్ రెడ్డి అమెరికాలోని చార్లేట్ లో జరిగిన వైయస్సార్ సిపి ఎన్నారై మీటింగ్ లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నుండి ముఖ్య అతిథులుగా మేడపాటి వెంకట్, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, పంచ్ ప్రభాకర్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అమెరికాలోని వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలి

### -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ జులై 17 విజన్ ఆంధ్ర వానకాలం సీజన్ ముంచికొచ్చిందని సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయకట్టు పరిధిలో రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికే దుక్కిలు దున్ని,నారుమల్లు వేసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు బోర్లు బావుల కింద ఇప్పటికే నార్లు వేసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలు, కాలువలు ఎండిపోయి ఉన్నాయని నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని దీని వలన భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ప్రస్తుతం ఎడమ కాలుకు నీటిని విడుదల చేసినట్లయితే ఆయకట్టు పరిధిలో రైతులు నాట్లు వేసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని షెడ్యూలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు నాణ్యమైనవి అందుబాటులో ఉంచాలని సూచించారు. పంటలు సాగు చేసుకున్నందుకు అవసరమైన



రైతు భరోసా, రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, తిరుపతి రామ్మూర్తి, అప్పారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తస్మాత్ జాగ్రత్త బిడ్డ గిరాజికీయాలు మనకొద్దు రా తల్లిదండ్రుల ఆవేదన...

### - తల్లిదండ్రుల ముచ్చటను పట్టించుకోని యువకులు?

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 17 (విజన్ఆంధ్ర) కామారెడ్డి జిల్లాలో రాజకీయ వాతావరణం విచిత్రంగా మారింది మారింది. జిల్లాలో 25 మండలాలు 536 గ్రా మపంచాయతీలు ఉండగా ఒక మండలంలో ఎంపిటిసి ,ఎంపీపీ, సర్పంచ్, వార్డు సభ్యులు, ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి తదితర రాజకీయ నాయకుల జీవితాలు చిన్నబిన్నమయ్యాయి, ఉరేసుకుని ఒక్కరు, పక్షవాతం వచ్చి మరొకరు, గుండెపోటుతూ మరొకరు, సర్పంచ్ గా పోటీ చేసి కాలం కలిసి రాక, ఆత్మహత్యలు చేసుకున్న ఘటన కామారెడ్డి జిల్లాలో నెలకొంది , వారి కుటుంబం వీధినపడ్డ రాజకీయ పార్టీలు వారిని ఆదుకోకపోవడం వారి కుటుంబాలు చిన్నాభిన్నం కావడం, ఆరోగ్యం ఉన్నప్పుడు వారు క్రియాశీలంగా వ్యవహరించిన రోజులు వారిని వాడుకొని, పార్టీలు, వ్యక్తిగతంగా వారిని వాడుకున్న నాయకులు, వారి కుటుంబాలను ఆదుకోలేక బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న పట్టించుకున్న నాథుడే లేకపోయారు.

## బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

నిర్మల్ జులై 17 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) బాలశక్తి కార్యక్రమంలో భాగంగా గురువారం సోన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్డిఎం మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను అర్థం చేసుకోవడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పొదుపు, తదితర బ్యాంకింగ్ కార్యకలాపాలు అన్ని ఆర్థిక అక్షరాస్యత కిందికి వస్తాయన్నారు. బ్యాంకుల్లో ఉపయోగించే వివిధ రకాల ఫారములను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కుటుంబాల నిత్యజీవితంలో అవసరమగు పంట, విద్య, గృహ, వాహన, తదితర వివరాలను అర్థమయ్యేలా విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులకు పొదుపుపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్తు కోసం ఆర్థికంగా ఇప్పటి నుంచే స్థిరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలన్నారు. చిన్నచిన్న పొదుపులను అలవాటు చేసుకోవాలని సూచించారు. నేటి సాంకేతిక యుగంలో ఎన్నో ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల అందరూ



అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు రుణాలు పొందుటలో కీలకపాత్ర వహించే సివిల్ స్కోర్ విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు సర్వం సిద్ధం

**నేడు జటప్రోలు గ్రామానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక**

**జటప్రోలు లో నిర్మించబోయే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి**

**అనంతరం ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం**

**సీఎం బహిరంగ సభకు కొల్లాపూర్ నియోజక వర్గ, నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలి**

**మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి**



కొల్లాపూర్ జూలై 17 : (విజన్ ఆంధ్ర) జులై 18 గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి జటప్రోలు గ్రామానికి రానున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లను పూర్తి చేశారు.

నేడు కొల్లాపూర్ నియోజకవర్గంలో పెంటవెల్లి మండలం జటప్రోలు లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుంకుస్థాపన చేయనున్నారు. అని మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్ తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాగర్కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈనెల 18వ తేదీన పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో అందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేసినట్లు ఈ విషయంలో మంత్రి జూపల్లి,జిల్లా కలెక్టర్ లు అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వహించనున్నట్లు మంత్రి జూపల్లి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి కొల్లాపూర్ నియోజకవర్గంలో పెంటవెల్లి మండలం జటప్రోలు లో, మదనగోపాల స్వామివారిని దర్శించుకుంటారు. అని అనంతరం సభస్థలికి చేరుకుని నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళ సంఘాలకు రుణాలను అందజేయనున్నారు. కొత్త పనులకు శంకుస్థాపనలు, శ్రీకారం చేయనున్న సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ వెళ్ళి ఏర్పాట్లను సభా ప్రాంగణా పరిశీలించారు. పెంటవెల్లి మండలం జటప్రోలు లో నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను సైతం కలెక్టర్ సంతోష్ పరిశీలించి సభాస్థలి, మైక్, సౌండ్సిస్టమ్, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కూర్చునేందుకు అవసరమైన ఏర్పాట్లతో పాటు సభకు వచ్చే ప్రజలకు సంబంధించి బ్యారీకేడ్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ముఖ్యమంత్రి సభాస్థలికి వచ్చేంత వరకు సాంస్కృతిక సారథులు, కళాకారులు పాటలు పాడేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా స్థాయి అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. అదే సమయంలో ముఖ్యమంత్రితో పాటు సభాస్థలిపై ఆసీనులయ్యే వారికి సంబంధించి ప్రొటోకాల్ తదితర వివరాలపై అధికారులతో కలెక్టర్ సంతోష్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ,శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులతో పాటు ఇప్పటికే పూర్తయిన పనులకు సంబంధించి ప్రారంబోత్సవాలు, నూతనంగా చేపట్టే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని ఇది ఎంతో ఆనందకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే, ఈ కార్యక్రమానికి సంబంధించి గత ఐదు రోజుల నుంచే ఏర్పాట్లను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు తాను స్వయంగా ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని... అలాగే జిల్లా స్థాయి అధికారులకు సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. దీంతో పాటు ముఖ్యమంత్రి వచ్చినప్పటి నుంచి శంకుస్థాపనలతో పాటు సభ విజయవంతంతంగా పూర్తయ్యేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎంతో బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

# ముఖ్యమంత్రి గారూ ఆర్థిక హామీల అమలులో నిర్లక్ష్యం ఏల?

## ఎస్.టి.యు నాయకుల ప్రశ్న

బద్వేలు, జూలై 17 (విజన్ ఆంధ్ర) జిల్లాలో సాధారణ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఆర్థిక పరమైన అంశాలపై,ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని వహిస్తోందని,ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ఎస్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. బేస్తవారం ఉదయం ఎస్ టి యు బద్వేల్ ప్రాంతీయ సమావేశం రీజియన్ కన్వీనర్ శ్రీ సుబ్బరాయుడు అధ్యక్షతన బద్వేలులో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మల్లు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ 11వ పీఆర్సీ బకాయిలు మరియు 2025 జూలై నాటికి 4 డి.ఏలు పెండింగ్‌లో ఉన్నాయని,గతంలో ప్రకటించిన 9 విడతల డి.ఏల బకాయిలు,సి.పి.ఎస్ ఉద్యోగులకు 2018 జూలై, 2019 జనవరి డి.ఏ బకాయిలు చెల్లించలేదని తెలిపారు. ఈ ప్రభుత్వం పెన్షనర్లను తీవ్రంగా మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు చనిపోయిన వారికి మట్టి ఖర్చులు కూడా ఇవ్వడం లేదని, పదవీ విరమణ చెందిన వారికి 2022 నుండి లీవ్ ఎన్ క్యాష్ మెంట్ బిల్లులు ఇంతవరకు మంజూరు,చేయలేదని అలాగే,సకాలంలో ఉద్యోగులకు పిఆర్సీ అమలు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి సంఘాలతో ఇంతవరకు చర్చలకే ఆహ్వానించలేదని ఆయన అన్నారు 12వ పీఆర్సీ కమీషన్ ప్రకటించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించకపోతే తొందరగా ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ పాలకులు వలే మీరూ కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు అన్యాయం చేయవద్దని ముఖ్యమంత్రి ని కోరారు. అలాగే ప్రస్తుత డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారానే పాఠశాలల్లోని ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధ్యాయులకు బోధనేతర పనుల భారం పెరుగుతోందని, తిరోగమన విధానాలతో విద్యా ప్రమాణాలు మెరుగు కాలేవని ఉపాధ్యాయులు ప్రశాంతంగా బోధనాభ్యసన కార్యక్రమాలపై దృష్టి పెట్టేలా చూడాలని విద్యాశాఖ,ఉన్నతాధికారులకు సంబంధిత మంత్రిగారికి సూచించారు.



ఈ సమావేశంలో అధ్యక్షులు జి.వి సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయుల సంఘం, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ చింతంరెడ్డి రామచంద్రారెడ్డి,శ్రీ పి వి కృష్ణారెడ్డి ,శ్రీ యన్ .వెంకటసుబ్బయ్య ప్రధానోపాధ్యాయులు శ్రీ సుభాష్ చంద్ర రెడ్డి ,శ్రీ కరిముల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు జి పద్మనాభ రావు. చల్లా,నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి బి.శ్రీనివాస్ ,జకరయ్య,యం.రామసుబ్బయ్య ,ఏ విజయభాస్కర్ రెడ్డి,సి.రమణారెడ్డి, కో కన్వీనర్ శ్రీ టి. వెంకటసుబ్బయ్య. బద్వేలు మండల అధ్యక్షులు శ్రీ యస్ రమేష్ రాజా, మండల కార్యవర్గ సభ్యులు వెంకటసుబ్బయ్య నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సమావేశం




కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 17(విజన్ఆంధ్ర) : కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సమావేశం నిర్వహించారు. సలహా సంఘం చైర్ పర్సన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం కన్వీనర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ పి వెంకటేశ్వర్, సలహా సంఘం సభ్యులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కామారెడ్డి కి సంబంధించినటువంటి వివిధ విభాగాల అధిపతులు ,ఆర్.ఎం.ఓ.లు, వైద్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, రెడ్ క్రాస్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ,ఐ. ఎం.ఏ. అధ్యక్షులు , స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు టీ.జీ.ఎం.ఎస్. ఐ .డి. ఎస్. అధికారులు ఇతర వైద్యులు ఈట్టి సమావేశంలో పాల్గొన్నారు .ఈ సమావేశంలో రోగులకు అందించవలసిన సేవల గురించి మెరుగైన వైద్య సేవలు అందించడానికి కావలసిన మరియు చేపట్టవలసిన చర్యల గురించి చర్చించారు. ఆసుపత్రికి అవుట్ పేషెంట్ రోగులు రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రదేశం ఇరుకుగా ఉన్నందున దీనికోసం ప్రత్యేకంగా ఒక షెడ్డు ఏర్పాటు చేయడానికి తీర్మానం చశారు, రోగుల నమోదు ప్రక్రియ కోసం కావలసిన కంప్యూటర్, ఇతర సామాగ్రి ఏర్పాటు చేయాలి అని తీర్మానం చేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తీవ్రమైన నీటి కొరత ఉన్నందున రోగులకు, వైద్యులకు ఇబ్బంది లేకుండా కావలసినటువంటి నీటి వసతులు ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని తీర్మానించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలు అందించడానికి చేపట్టవలసిన చర్యలు, దీనికి కావలసిన వసతుల ఏర్పాటు గురించి కావలసిన నిధులను ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం నిధుల ద్వారా నిధుల ద్వారా ఏ విధంగా వినియోగించవచ్చు అనే విషయమై చర్చించి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మోహన్ రావ్ పటేల్ గారు



నిర్మల్ జులై 17 (విజన్ ఆంధ్రా జిల్లా ప్రతినిధి): తానూర్ మండల్ వాడగావ్ గ్రామానికి చెందిన కదం మారుతీరావు పటేల్ ఇటీవల మరణించిన విషయం తెలిసాక ఆయన కుమారుడు వెంకట్రావు పటేల్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మోహనరావు పటేల్ గారు. వారితో పాటు మండల నాయకులు శివాజీ పటేల్, రమేష్ పటేల్, జ్ఞానేశ్వర్ మొగ్గీ తదితరులు పాల్గొన్నారు

# యూరియా పంపిణీ లో ఆలస్యం ఎందుకు

## బి ఆర్ స్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్



కాగజ్ నగర్,జూలై 17,( విజన్ ఆంధ్ర) : కాగజ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో యూరియా పంపిణీలో జరుగుతున్న ఆలస్యంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరిశీలన నిర్వహించారు

రైతులకు అధికారులు నిర్దేశించిన తేదీలలో యూరియా సరఫరా చేయకుండా ఆలస్యం చేస్తున్నారని, దీనిపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయంపై స్పందించిన డాక్టర్ ప్రవీణ్ కుమార్, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం యూరియా ఇతర ఎరువులపై ఆధారపడుతున్నారని ఆయనప్పటికీ సకాలంలో లేకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా ఎరువుల పంపిణీ కేంద్రాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లేండు గురె శ్యామ్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రుద్రశంకరునికల.. ఫలించిన వేళ



- సొంత ఖర్చులతో పిల్లోనిగూడ వాగుపై వంతెన నిర్మాణం
- అప్పట్లో అపర భగీరథుడుగా పేరుందిన రుద్రశంకర్.
- ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణంతో గ్రామానికి మెరుగైన సౌకర్యం.
- రుద్ర శంకర్ను అభినందిస్తున్న రెండు గ్రామాల ప్రజలు.

నందిగామ:జులై 17(విజన్ ఆంధ్ర): ఎట్టకేలకు రుద్రశంకర్ కల ఫలించింది. గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లు నూతనంగా నిర్మించిన శాశ్వత బ్రిడ్జిని ప్రారంభించారు.అప్పట్లో అక్కడ మారుమూల కుగ్రామం.అప్పట్లో అది రెండు జిల్లాల సరిహద్దు ప్రాంతం మధ్యలో పెద్దవాగు పరివాహక ప్రాంతం.వర్షాలు పడి వరదలు వస్తే దాటడం కష్టం,ఇటు మక్తగూడ,అటు పిల్లోనిగూడ రెండు గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయే దుస్థితి. అంతా ఆగమాగం,అగమ్యగోచరం రైతులు,కార్మికులు,విద్యార్థులు, వచ్చిపోయేవారు ఇబ్బందులు పడేవారు.అలాంటి విపత్కర పరిస్థితుల్లో ఒకే ఒక్కడు ఓ సైన్యంలా సొంత ఖర్చులు వెచ్చించి పైపులు వేసి వారధి నిర్మించి రాకపోకలకు నాంది పలికారు.అతనే అపర భగీరథుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త,సమాజ సేవకుడు రుద్ర శంకర్.ఎంతోమంది ఆయన శ్రీకారం చుట్టిన వంతెన పనులను ఆపాలని ఎంతోమంది ప్రయత్నించిన మొక్కవోని ధైర్యంతో, చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో, తెగువతో పట్టు వీడని విక్రమార్కుడిలా బ్రిడ్జి పూర్తి చేశారు.ఇప్పుడు ఆ వంతెనను బ్రిడ్జిగా నిర్మించడంతో చుట్టూర ప్రజల ప్రశంసలు కురిపిస్తున్నారు.అప్పట్లో సొంత ఖర్చులతో వంతెనలు నిర్మించి సేవలందించిన రుద్ర శంకర్ను రెండు గ్రామాల ప్రజలు అభినందించారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**ద్విచక్ర వాహనాలను దొంగలించిన, దొంగలించబడిన ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసిన నేరమే**

**8 మంది పై జైనథ్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు, ఏడుగురి అరెస్ట్, నలుగురి రిమాండ్**

**నిందితుల్లో ఒక మైనర్**

**12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**జల్సా లకు అలవాటు పడి, మెకానిక్ వృత్తిని అడ్డుగా పెట్టుకుని దొంగతనాలు చేస్తున్న ముఠా**

**చాకచక్యంగా పట్టుకున్న జైనథ్ పోలీసులు, అభినందించిను జిల్లా ఎస్పీ. అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 17,( విజన్ ఆంధ్ర) : జల్సాలకు అలవాటు పడి మెకానిక్ వృత్తిని అడ్డుగా ఉంచుకొని దొంగతనాలకు చేస్తున్న ముఠా ను ఆదిలాబాద్ జిల్లా జైనథ్ పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.గురువారం ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ జైనథ్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన సందర్భంగా ఒక పత్రిక ప్రకటన ద్వారా వివరాలను వెల్లడించారు. బేల మండలానికి చెందిన మెకానిక్ %ూ%1 సుమిత్, మరియు వారి మిత్రులు మైనర్ సలీం షకిల్ లతో కలిసి మహారాష్ట్ర కు చెందిన కృష్ణతో గ్యాంగ్ గా ఏర్పడి ఆదిలాబాద్ వన్ టౌన్ బేల జైనథ్ కోర్పణ మండలాలలో దొంగతనాలు చేస్తూ, వాహనాలకు ఇంజన్లు మారుస్తూ ఇతరులకు అమ్ముతూ నేరాలకు పాల్పడడం జరిగిందని తెలిపారు. నిందితులందరినీ జైనథ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని అదేవిధంగా నిందితుల వద్ద నుండి వాహనాలను కొనుగోలు చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 12 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

పూర్తి వివరాలలోకి వెళితే....

ఫిర్యాదుదారు మద్దులవార్ రమేష్ S/o నారాయణ జైనాథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా తాను శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయం వద్ద పార్క్ చేసిన తన హీరో హెూండా స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ (నంబర్: ఏ.పి.01ఏఏ-0466) ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని తెలిపారు. ఫిర్యాదు అందుకున్న SI జైనాథ్, కేసు Cr.No.184/2025 U/s 303(2) BNS ప్రకారం నమోదు చేశారు. తేదీ 17-07-2025 ఉదయం 04:00 గంటల సమయంలో జైనాథ్ SI సిబ్బందితో కలిసి జైనాథ్ మండల పరిధిలో రాత్రి గస్తీ నిర్వహిస్తున్న సమయంలో దీపాయిగూడా చౌరస్తా వద్ద ముగ్గురు వ్యక్తులు బైక్ పై అనుమానాస్పదంగా ప్రయాణిస్తూ కనిపించగా, పోలీసులు వారిని ఆపేందుకు ప్రయత్నించగా, వారు పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వెంటపడుతూ వారిని పట్టుకున్నారు.

వారిని విచారించగా, A-1 సుమిత్ సకర్కర్ (వయసు 20, వృత్తి: మెకానిక్) బైక్ మెకానిక్గా పనిచేస్తూ, దహేగావ్ గ్రామానికి చెందిన మైనర్ మరియు షేక్ షకీల్‌తో స్నేహం పెంచుకున్నాడు. వీరితోపాటు A4 సలీం అనే వ్యక్తి తో కలిసి దొంగతనాలను చేయడం ప్రారంభించారు. అనంతరం వీరందరూ కలిసి మోటార్ సైకిల్‌లు చోరీ చేసి అవి డబ్బుగా అమ్మేలా ఒక పథకం రచించారు. A-1 తన స్నేహితుడు మహారాష్ట్రకు చెందిన నఖతే కృష్ణ అనే మరో వ్యక్తిని కలిసి ఇదే పథకం వివరించి అతడిని కూడా చోరీలకు భాగస్వామిగా చేసుకున్నాడు. వారు మహారాష్ట్రలోని దుర్గడి గ్రామానికి వెళ్లి అక్కడి నుంచి కలిసి వివిధ ప్రాంతాలలో మోటార్ సైకిళ్ల దొంగిలించేవారు. దొంగిలించిన వాహనాలను స్క్రాప్ వ్యాపారులకు అమ్మేవారు. %ూ%-1: సుమిత్ సకర్కర్, వయసు: 20, వృత్తి: మెకానిక్, బేల (అరెస్ట్)

%ూ%-2 మైనర్, వయసు: 17, (మైనర్),బేల.

%ూ%-3: కృష్ణ తాన్బా నఖతే, వయసు: 19, వృత్తి: కూలీ, మహారాష్ట్ర. (అరెస్ట్)

%ూ%-4: సలీం, వయసు: 30,బేల. (అరెస్టు చేయాల్సి ఉంది)

%ూ%-5: షేక్ షకీల్, వయసు: 29, వృత్తి: డ్రైవర్ (అరెస్ట్),బేల.

దొంగ వాహనాలను కొన్న నిందితులు.

%ూ%-6: అబ్రార్ ఖాన్, వయసు: 27, వృత్తి: స్క్రాప్ వ్యాపారం ( అరెస్టు)

%ూ%-7: షేక్ ఇబ్రహీం హాజీమియా, వయసు: 33, వృత్తి: స్క్రాప్ వ్యాపారం ( అరెస్టు)

%ూ%-8: సాయి, వయసు: 22, వృత్తి: మెకానిక్ ( అరెస్టు)

పోలీసులు మొత్తం 12 మోటార్ సైకిళ్ల స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో %ూ-1, ూ-3, ూ%-5 నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు, మరియు ఒక మైనర్ ను జువెనైల్ హెూమ్‌కు తరలించారు. %ూ-2, ూ-6, ూ-7, ూ%-8 నిందితులకు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 35(3) ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కేసు నందు ప్రతిభ కనబరిచిన జైనథ్ సిఐ సాయినాథ్ మరియు ఎస్ఐ గౌతమ్, సిబ్బంది వికాస్, నరేష్, లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయి వసతులు కల్పించాలి

**-కుమురం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

కాగజ్ నగర్, జూలై 17,( విజన్ ఆంధ్ర) కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ....

నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయి వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి విద్యుత్, రోడ్లు భవనాలు, హౌసింగ్, మిషన్ భగీరథ శాఖల అధికారులు, తహసిల్దార్ లతో కలిసి బోరిగాం గ్రామ శివారులో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయిలో వసతులు కల్పించి మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేసే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారుమొత్తం 12 బ్లాక్ లలో 228 రెండు పడక గదుల ఇండ్లను నిర్మించడం జరిగిందని, ఇంకా మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం, మిషన్ భగీరథ త్రాగునీరు, పెయింటింగ్, కిటికీలు, తలుపులు, అంతర్గత రహదారుల నిర్మాణాలు ఇతర అన్ని పనుల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. త్వరలో మంత్రుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు ఇండ్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్. ఈ శేషరావు, హౌసింగ్ పి. డి. వేణుగోపాల్, మండల తహసిల్దార్ మధుకర్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వడూర్ గ్రామంలో ఇద్దరు దేశిదారు విక్రేతల అరెస్టు




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 17, (విజన్ ఆంధ్ర) 16.07 25 మరియు 17.7.2025 తేదిలలో ప్రోహిబిషన్ %ద% ఎక్సైజ్ స్టేషన్ ఆదిలాబాద్ వారు నిర్వహించిన దాడులతో ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం వడూర్ గ్రామానికి చెందిన అర్క రామ సట్టు మరియు గేడం విట్టల్ తండ్రి రావోజీ ల వద్ద సమారు 4500/- రూపాయల విలవ కల్గిన 180 %ఎశ్రీ% పరిమాణం గల (56) అనుమతి లేని దేశిదారు మద్యం సీసాలను మహారాష్ట్ర నుండి తీసుకోచ్చి తమ గ్రామంలో విక్రయిస్తుండగా పోట్టుబడినారు. సదరు వ్యక్తులను అరెస్ట్ చేసి కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రేండ్ల విజెందర్ ఒక ప్రకటనలోగ తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ సి.ఐ వెంకటేశ్వర్. వైద్య మరియు సిబ్బంది.తానాజీ , నానక్ సింగ్, ధేనాంజ్, లత పాల్గోన్నారు.

ఎవరైనా దేశిదారు మరియు నాటుసారా విక్రయాలు మరియు కత్తి కల్లు విక్రయాలు తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమెదు చేసి జైలుకు తరలిస్తామని మరియు బైడోవర్ ఉల్లంఘనల కింద జరిమానా విధిస్తామనా ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఆదిలాబాద్ ఇన్స్పెక్టర్ విజేందర్ తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో త్వరలో స్థానిక సమరం

మొత్తం 666 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు, ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీ-సీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 639 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది. ఈ ఎన్నికలను ఆగస్టులో అడ్పిటీ-సీ, ఎంపీటీసీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్రంలోత్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఖరారు అయ్యే అవకాశం ఉంది

ఎంపిటిసి,జడ్పీటిసీ స్థానాల ఖరారు రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు 566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలుజనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీ-సీలు జిల్లా యూనిట్లుగా, ఇచ్చీ చైర్పర్సన్లు రాష్ట్ర యూనిట్ గా పరిగణించబడతాయి. ప్రభుత్వం ఈ రిజర్వేషన్లు అమలు చేయడానికి ఒక్క ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్కు పంపించారు. ఈ ఆర్డినెన్స్" చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొన్ అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్లను. దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీ-గా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిను- ఆడే గజేందర్



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 17, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ తన నివాసం లో నేరడిగొండ మండలంలోని లింగట్ల గ్రామానికి చెందిన సాబ్లే దేవుబాయి ?22500/%-% మరియు బజార్హత్నూర్ మండలంలోని దేగామ గ్రామానికి చెందిన తీగల కవిత కి ?19000/%-%సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను అందజేశారు ఆయన వెంట నేరడిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడే వసంతరావు, మండల యూత్ అధ్యక్షులు హీరాసింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి ,మోహన్ రెడ్డి, తొడస్సం శంకర్, పోరెడ్డీనారాయణ ,దేవెన్న, రమేష్ యాదవ్, మౌలానా, యువ నాయకులు ఎండి సద్దాం తదితరులున్నారులి

# సఖి సేవలపై సమీక్ష జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .

**అతివలకు ఆపద కాలంలో అండగా ఉండాలని ఆదేశం.**

**సఖి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ.**

**మహిళలపై జరుగు నేరాలకు అడ్డుకట్ట వేస్తూ వారికి అండగా ఉండాలని ఆదేశం.**

**సఖి కేంద్రం ద్వారా పోలీసు సహాయం, న్యాయ సలహా, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, కౌన్సిలింగ్ సేవలు.**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 17, (విజన్ ఆంధ్ర) ఆపత్కాలంలో ఉన్న అతివలకు అండగా ఉండాలని సఖి కేంద్రం సిబ్బందికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టర్ చౌరస్తానందుగల సఖి కేంద్రాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు అందుతున్న సేవలపై సమీక్షించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ సఖి కేంద్రం ద్వారా కుటుంబ కలహాలతో ఉన్న మహిళలకు మరియు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ సేవలు అందించబడతాయని, కౌన్సిలింగ్ ద్వారా సంపరిష్కారం కానీ సందర్భాలలో పోలీసు సహాయం మరియు న్యాయ సహాయంతో అతివలకు తగు న్యాయం చేకూర్చే సేవలు లభిస్తాయని ఎలాంటి ఆపద సందర్భంలోనైనా అతివలు సఖి కేంద్రాన్ని సంప్రదించిన యెడల వైద్య సదుపాయం మరియు వసతి సదుపాయం ఉంటుందని తెలిపారు. మహిళలు యువతులు చిన్నారులు ప్రతి ఒక్కరూ సఖి కేంద్రాన్ని యొక్క



సేవలను ఆపద సమయంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు అత్యవసర సమయాలలో డయల్ 100 సేవలు లేదా సఖి కేంద్రం కై 181 నెంబర్ పై సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్ర నిర్వాహకులు మరియు ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్, సఖి సెంటర్ సిబ్బంది లావణ్య, సంఘమిత్ర, అక్షయ్, నాగమణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ 6000 లకు పెంచకుండా వికలాంగులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలి**

**హామీలు అమలు చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వకు గుణపాఠం చెప్తాము**

**ఃు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలో ఎన్. పి.ఆర్. డి .జిల్లా అధ్యక్షులు అత్రం నగేష్**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 17, (విజన్ ఆంధ్ర): అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేస్తుందని, పెన్షన్ పెంచకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ను ఒడిస్తామని ఎన్.పి.ఆర్.డి. అత్రం నగేష్ హెచ్చరించారు. పెన్షన్ 6000లకు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, పరిపాలన అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

లిధర్నాను ఉద్దేశించి ఆత్రం నగేష్ మాట్లాడుతూ .... తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న పెన్షన్ ఎందుకు పెంచడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 2023 డిసెంబర్ నుండే 6000 పెన్షన్ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఎందుకు మాట తప్పినరాని అన్నారు. వికలాంగులకు ఇచ్చిన మాట తప్పిన ముఖ్యమంత్రి కి తగిన గుణపాఠం చెప్పుతామణి అన్నారు.పెన్షన్ పెంపు కోసం 42 లక్షల మంది చేయూత లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని అన్నారు. వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు పట్ల రాష్ట్ర ప్రభుత్వం కు చిత్తశుద్ధి లేదని అన్నారు.

చేయూత పెన్షన్స్ కోసం రాష్ట్రంలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్స్ కోసం దరఖాస్తూ చేసుకున్నారని అన్నారు. పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్న ముఖ్యమంత్రి సకలాంగుల కోసం ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం అడ్వర్టిసేమెంట్స్ ఎందుకు ఇస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ముక్యమంత్రి వికలాంగులను మోసం చేస్తున్నారని అన్నారు.వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేసి, ముసివేసిన టీసీపీసీ కేంద్రాలను పున:ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి జిల్లా కేంద్రములో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని చేపి ఎందుకు అమలు చేయడం లేదన్నరూ.ఇప్పటికే తమిళనాడు, రాజస్థాన్ చాతీష్ఘడ్ రాష్ట్రాల్లో స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టాలు చేసి అమలు చేస్తున్నారని




అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించరూ ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు.మొదటి విడుతలో ఎంత మంది వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లలో 2016 ఆర్.పి. డి .చట్టం ప్రకారం 25 శాతం అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల లోపు పెన్షన్ పెంచకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సంఘం జిల్లా కార్యదర్శి ఆరిఫా బేగం కోశాధికారి ఉపాధ్యక్షులు. పోచన్న.అనసూయ ప్రియాంక. తుకారం. ఉపాధ్యక్షులు. ఆశన్న.తదితరులు పాల్గొన్నారు

# నార్నూర్ బ్లాక్ అభివృద్ధి కార్యక్రమాలు జాతీయ స్థాయిలో గుర్తింపు

**రాజ్యసభ టీవీ ఇంటర్వ్యూ లో నార్నూర్ బ్లాక్ లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మాట్లాడినఃు జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 17,( విజన్ ఆంధ్ర): 2025-26 సంవత్సరానికి సంబంధించిన ప్రధాన మంత్రి అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో భాగంగా, సంసద్ టీవీ లో ప్రసారమయ్యే ప్రతిష్ఠాత్మకమైన 'అభినవ పహల్ 3.0' సిరీస్ కు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా జూలై 16న ఆహ్వానించబడ్డారు. ఈ సందర్భంలో, నార్నూర్ బ్లాక్ లో అమలవుతున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ (%ూదీూ%) లో సాధించిన ప్రగతిని వివరించారు.

కలెక్టర్ తో పాటు జిల్లా సంక్షేమ అధికారి ఈ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. నార్నూర్ బ్లాక్ లో ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పోషణ, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధి వంటి ప్రధాన రంగాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా నార్నూర్ బ్లాక్ లో సేవల చేరువలో గణనీయమైన పురోగతి సాధించామని, ముఖ్యంగా గిరిజనులు , పేద వర్గాలకు అందుబాటులోకి తీసుకువచ్చిన అభివృద్ధిని వివరించారు. ఈ సంధర్భంగా అధికారులు నార్నూర్ బ్లాక్ అభివృద్ధి కోసం నూతన ఆవిష్కరణలు, శాఖల సమన్వయం , పర్యవేక్షణ వ్యవస్థలను ఎలా వినియోగించారో వివరిస్తూ, ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ ద్వారా సాధించిన విజయాలను చర్చించారు. అభినవ పహల్ 3.0 సిరీస్ 2025-26లో భారత దేశం నలుమూలల నుంచి ఉత్తమ అభివృద్ధి కార్యక్రమాలను, ప్రధాన మంత్రి అవార్డ్స్ 2024లో గుర్తింపు పొందిన ప్రాథమిక విజయాలను ప్రజలకు పరిచయం చేయడమే లక్ష్యంగా ప్రసారం అవుతోంది. నార్నూర్ బ్లాక్ అభివృద్ధికి జాతీయ స్థాయిలో గుర్తింపు జిల్లాలో ఉన్న బాధ్యతాయుత పాలనకు, సంపూర్ణ అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటుకు నిదర్శనం. భారత ప్రభుత్వం, కార్మికులు, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన పరిపాలనా సంస్కరణలు, ప్రజాఫిర్యాదుల విభాగం నిర్వహించిన "సుశాసన పద్ధతులు" జాతీయ సదస్సులో భాగంగా, ప్రధాన మంత్రి ప్రజా పరిపాలన లో అత్యుత్తమ అవార్డు 2024 - ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం ( ఏబీపీ ) కేటగిరీలో ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకమైన గుర్తింపు లభించింది. ఈ సందర్భంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా .. జూలై 17,18, 2025 తేదీలలో ఒడిశా రాష్ట్రం, భువనేశ్వర్ లో జరిగిన లి"ప్రధాన మంత్రి అవార్డుల ద్వారా గుర్తింపు పొందిన ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం" ( సెషన్ - %××%)లిలో నార్నూర్ బ్లాక్ అభివృద్ధి ప్రయాణాన్ని వివరించారు. బ్లాక్ అభివృద్ధిలో ఉపయోగించిన పాఠాలను, అనుభవాలను ఇతర జిల్లాలతో పంచుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నార్నూర్ బ్లాక్ లో ఆరోగ్యం, విద్య, పోషణ, వ్యవసాయం, ఉపాధి, మౌలిక వసతులు వంటి రంగాలలో లిముఖ్య పనితీరు సూచికలు (కె.పి.ఎల్.ఎస్)లిలో సాధించిన గణనీయమైన పురోగతిని వివరించారు. ముఖ్యంగా లక్ష్యిత వ్యూహాలు, డేటా ఆధారిత పరిపాలన, శాఖల సమన్వయం, ప్రజాకేంద్రిత విధానాలు వంటి అంశాల ద్వారా నార్నూర్ బ్లాక్ లో సామాజిక-ఆర్థిక సూచికల్లో సాధించిన పురోగతిని హైలైట్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కేటగిరీలో అవార్డులు పొందిన ఇతర జిల్లాల అధికారులు కూడా పాల్గొని, తమ ఉత్తమ చర్యలను, విజయ రహస్యాలను పంచుకున్నారు.

# వేల్పూర్‌లో మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఇంట్లో చొరబడ్డ కాంగ్రెస్ నాయకుడు నంగి దేవేందర్..

## బీఆర్ఎస్ కార్యకర్తల దాడి ఉద్రిక్తంగా మారిన వేల్పూర్



నిజామాబాద్ జూలై 17:( విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ కనువిప్పు కార్యక్రమం లో భాగంగా గల్ఫ్ సంక్షేమ సంఘం నాయకుడు, కాంగ్రెస్ నాయకుడు నంగి దేవేందర్ రెడ్డి మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఇంట్లో చొరబడి కార్యకర్తల చేతులో తన్నులు తిన్నాడు. వేల్పూర్ పట్టణ కేంద్రంలో 163 బీ ఎన్ యస్ యస్ అమలులో ఉ ఒడగా, ఎమ్మెల్యే ఇంటి చుట్టూ పోలీసుల పహారా ఉండగా అందరి కన్నులు కప్పి ఎమ్మెల్యే ఇంట్లో తన అనుచరుడితో కలిసి చొరబడ్డారు. వారిద్దరు బీఆర్ఎస్ శ్రేణుల్లో కలిసిపోయి వారికి తెలియకుండా అక్కడ జరుగుతున్న విషయాలను కాంగ్రెస్ నాయకులకు లైవ్ పెట్టి వీడియో చూపించే ప్రయత్నం చేస్తుండగా బీఆర్ఎస్ నాయకులు పట్టుకొని చితికబాదారు.అంతలోనే అల్లరి శబ్దం విన్న ఎమ్మెల్యే పై అంతస్తు నుండి చూసి ఆయన్ని ఏమనకండి వదిలేయండి అని శ్రేణులకు సూచించారు. దాంతో నాయకులు వదిలేశారు.

అంతట్లో పోలీసులు వచ్చి జోక్యం చేసుకొని నంగి దేవేందర్ రెడ్డిని బీ ఆర్ యస్ కార్యకర్తల నుంచి ప్రొటెక్ట్ చేసి తీసుకెళ్లారు. నిషిద్ధ సెక్షన్ అమలులో ఉండగా, పోలీసులు కాపాల ఉండగా ఎమ్మెల్యే ఇంట్లో చొరబడి వీడియో తీస్తూ లైవ్ పెట్టె ప్రయత్నం చేయడం అంటే పోలీసులు అధికార పార్టీ వారికి కొమ్ము కాస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్యే ఇంట్లో చొరబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చెయ్యాలని, సెక్షన్ అమలులో ఉండగా పోలీసుల ఆదేశాలను బేఖాతర్ చేసిన ఆయన్ని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ నాయకులు పోలీసులను డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు 25శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చెయ్యాలి

## - యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ళ.నాగిరెడ్డి



జహీరాబాద్ జూలై 17 (విజన్ ఆంధ్ర) : పట్టణంలోని అల్గోల్ రోడ్డు కూడలిలోని స్థానిక కార్యాలయంలో గురువారం రోజున యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ.నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్న యూత్ కాంగ్రెస్ కు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 25శాతం రిజర్వేషన్ కల్పించేలా అధిష్ఠానం కృషి చెయ్యాలని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి అన్నారు. యువతకు యూత్ కాంగ్రెస్ బలమైన మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం,సమాజానికి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్ లోని ప్రతి కార్యకర్తకు ఉ ఒడాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యూ.ఐ పాత్ర మరువలేనిదని చెప్పారు.బిఆర్ఎస్,బిజెపి పార్టీలపై గత పది సంవత్సరాలుగా యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యూ.ఐ నిర్వహించిన పోరాటాల స్ఫూర్తితో నేడు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు.ప్రస్తుతం ఉన్న సాంకేతికను అందిపుచ్చుకోని ప్రభుత్వం చేపడుతున్న మంచిపనులను సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.స్థానిక సంస్థల్లో ప్రతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించేలా యువజన కాంగ్రెస్, ఎన్.ఎస్.యూ.ఐ పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. యువజన కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన సమయంలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ, జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,జహీరాబాద్ అసెంబ్లీ ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షుడు విష్ణు,జహీరాబాద్ నియోజకవర్గ అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్, సుభాష్ యాదవ్, సునీల్, రాఘవేంద్ర ముదిరాజ్ మరియు సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లా.ప్రతాప్ రెడ్డి, రాజు నాయక్, నందకిశోర్, మాణిక్, తదితరులు పాల్గొన్నారు.

# వైదిక పాఠశాలల అభివృద్ధే "మా లక్ష్యం"

- మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి
- శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు సన్మానం
- ఆరేళ్ల శిక్షణ అనంతరం ఘన సన్మానం

జహీరాబాద్ జులై 17 (విజన్ఆంధ్ర) : హిందూ దేవాలయాల పరిరక్షణతో పాటు ధార్మిక సేవలు, వైదిక విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు బర్దిపూర్ శ్రీ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి, మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ వెల్లడించారు. అన్ని వర్గాల వారికి వేద విద్య అందించాలన్న లక్ష్యంతో ఆశ్రమ పరిధిలో వైదిక పాఠశాలలను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు.గురువారం ఆశ్రమంలో గత ఆరు సంవత్సరాలుగా వేద శిక్షణ పొందిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే ఈ ఏడాది నూతనంగా చేరిన 40 మంది విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం మాట్లాడుతూ... వేద విద్య అనేది సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. యువతలో ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమన్నారు. కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందినిగిరి మాత, ఉ



త్తువ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, కోట శ్రీనివాస్, బి. కృష్ణ, నాగన్న పాటిల్, ఓంకార్, బసవరాజ్ పాటిల్, ఎల్లన్న, వైదిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటకండ్ల జగదీష్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి..



సూర్యాపేట జులై 17:(విజన్ ఆంధ్ర) డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ మరియు ఆయన అనుచరుల ఫోన్లను 2023 శాసనసభ ఎన్నికల ముందు టాపింగ్ చేయించిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని ఆయన శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వట్టే జానయ్య యాదవ్ అనుచరులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ 2023 ఎన్నికల సమయంలో బి ఎస్ పి పార్టీ తరపున వట్టే జానయ్య యాదవ్ పోటీ చేసిన సమయంలో జగదీశ్ రెడ్డి తాను ఓడిపోతాననే భయంతో, వట్టె జానయ్య యాదవ్ పైఅక్రమంగా కేసులు పెట్టడమే కాకుండా ఆయన ఫోన్లను ఆయన అనుచరుల ఫోన్ల టాపింగ్ చేయించారని వట్టె జానయ్య యాదవ్ కు ఓట్లు పడకుండా కుట్రలు చేశారని వారు ఆరోపించారు. జగదీష్ రెడ్డికి వ్యతిరేకంగా బీసీ,ఎస్సీ,ఎస్టి,మైనార్టీలు ఏకమై ఉద్యమంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోరాటం చేస్తామని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేంత వరకు కూడా ఎస్సీ,ఎస్టీ,బీసీలు ఐక్యంగా పోరాటం చేస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.


# కొడుముంజ గ్రామంలో ఎల్లమ్మ బోనాల జానపద డీజే సాంగ్ షూటింగ్



వేములవాడ జులై 17 (విజన్ ఆంధ్ర) : వేములవాడ అర్బన్ మండలం కొడముంజ గ్రామంలో ఆషాడ మాసంలో తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతిక సాంప్రదాయ బోనాల పండగ ఉత్సవాలకు సంబంధించిన ఎల్లమ్మ బోనాల జానపద డీజే పాటను కొడముంజ గ్రామంలో చిత్రీకరించిన యూనిట్ సభ్యులు. కొడుముంజ గ్రామంలో చిత్రకరిస్తున్న జానపద చెల్లమ్మ బోనాల పాటను గ్రామంలో చిత్రీకరించిన యూనిటీ సభ్యులకు సహాయ సహకారాలు అందించారు. ఇట్టి కార్యక్రమంలో తాళ్లపల్లి పరశురాం,రాగుల ప్రశాంత్, జింక శ్రీధర్, రాగుల రామకృష్ణ, కొమ్ము ఉదయ్, గుగ్గిళ్ళ చంద్రశేఖర్, గుగ్గిళ్ళ సాయి ప్రశాంత్, పొన్నం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంకర్ లారీ ఢీకొని వ్యక్తి మృతి

కారేపల్లి,జులై 17 (విజన్ ఆంధ్ర) ట్యాంకర్ లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం సింగరేణి మండలంలో చోటుచేసుకుంది.కామేపల్లి మండల పరిధిలోని అడవి మద్దులపల్లికి చెందిన దుగ్గి సూర్యనారాయణ (56) పని మీద ద్విచక్ర వాహనంపై కారేపల్లి మండలం గాంధీనగరంకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఇల్లెందు ఖమ్మం ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న ట్యాంకర్ లారీ సూర్యనారాయణ ప్రయాణిస్తున్న బైక్ను ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో సూర్యనారాయణ తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.డ్రైవర్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# రైతులు ఉత్పత్తి చేసిన విత్తనాలను కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





గద్వాల జులై 17(విజన్ ఆంధ్ర) రైతులు ఉత్పత్తి చేసిన పత్తి విత్తనాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని, ఎలాంటి సమస్యలు రాకుండా విత్తన కంపెనీలు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు.గురువారం ఐడీఓసీ సమావేశ హాల్‌లో పత్తి విత్తన కొనుగులుపై వ్యవసాయ శాఖ అధికారులు,సీడ్ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అధిక ప్రాధాన్యతను ఇస్తుందని,రైతులకు ఇబ్బంది కలగకుండా వారు పండించిన పత్తి విత్తనాలను కచ్చితంగా కొనుగోలు చేయాలని ఆదేశించారు.పత్తి విత్తనాలు జిల్లాలో ప్రధాన ఆదాయ మార్గమని జిల్లాలో 40 వేల ఎకరాల్లో రైతులు పత్తి విత్తన సాగు చేస్తున్నారని తెలిపారు. 35 కంపెనీల ద్వారా పంపిణీ చేసిన విత్తనాల ప్రకారంగా రైతులు పండించిన సీడ్ పత్తి విత్తనాలను వారికి లాభం చేకూరే విధంగా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని సూచించారు.రైతుల అపోహలను తొలగించే విధంగా కంపెనీలు పండిన పూర్తి విత్తనాలను కొనుగోలు చేస్తున్నట్లు లిఖితపూర్వక హామీ పత్రం వెంటనే సమర్పించాలని ఆదేశించారు. రైతుల శ్రమను వృథా చేయకుండా వారు పండించిన పంట మొత్తాన్ని సీడ్ కంపెనీలు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఆదేశించారు.గత రెండు రోజులుగా జిల్లాలో ఏర్పడిన సమస్యను పరిష్కరించే విధంగా పూర్తి సహకారం అందించాలని కంపెనీ ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. రైతుల హక్కులను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. రైతులు ఎలాంటి అపోహాలను ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, గత రెండు రోజులుగా బింగి దొడ్డిలో నాలుగు గంటల పాటు రోడ్డుపై రైతుల ధర్నా వల్ల అనేక లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తాయని తెలిపారు. ఇలాంటి సమస్యలు మునుముందు జరగకుండా జాగ్రత్తలు వహించాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖకు ముందుగానే తెలియజేయాలన్నారు.గత 30 సంవత్సరాలుగా పాటించిన నిబంధనల ప్రకారం రైతుల పండించిన పత్తి విత్తనాలను కంపెనీ యజమానులు, విత్తన ఆర్గనైజర్లు కొనుగోలు చేసి సమస్య పరిష్కారానికి సహకరించాలన్నారు.

అనంతరం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని,వారికి న్యాయం జరిగేలా ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీడ్ కంపెనీలు,ఆర్గనైజర్లతో మాట్లాడి సీడ్ పత్తి రైతులు పండించిన చివరి గింజ వరకు కొనేలా కంపెనీల ప్రతినిధులను ఒప్పించడం జరిగిందన్నారు.వారి వద్ద నుండి ఈ మేరకు లిఖితపూర్వక హామీ పత్రం తీసుకోవడం జరిగిందన్నారు. అపోహాలను నమ్మవద్దని రైతులకు సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ సుచరిత, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఏ డి ఎ సంగీతలక్ష్మి, సీడ్ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్య సామాగ్రి పంపిణీ



జహీరాబాద్ జులై 17 (విజన్ఆంధ్ర) : గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని యువ నాయకులు ధన్ రాజ్ అన్నారు. ధన్ రాజ్ పుట్టినరోజు రోజు సందర్భంగా, గురువారం క్రిష్ణపూర్ గ్రామంలో విద్యార్థుల కు పెన్ను లు పెన్సిల్ తో పాటు విద్య సామాగ్రి ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యకు ప్రాధాన్యతనిస్తూ..విద్యార్థులకు అవసరమైన వనరులను అందించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో రాణించేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ నాగమణి మరియు విద్యార్థులు, తదితరులు వున్నారు.

# నంగి దేవేందర్‌ను పరామర్శించిన ఈరావత్రి అనిల్,మానాల మోహన్ రెడ్డి



నిజాంబాద్ జులై 17 (విజన్ ఆంధ్ర) వేల్పూరు గ్రామంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అనుచరులు తెరాస గుండాల చేతిలో దాడికి గురై నిజామాబాద్ లోని మెడి కవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు నంగి దేవేందర్ ను పరామర్శించిన రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఈరావత్రి అనిల్ , రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన

## →ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలి

## - సీనియర్ సివిల్ జడ్జి జి.కవిత దేవి

జహీరాబాద్ జులై 17 (విజన్ఆంధ్ర) : మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి నిర్వహించి విద్యార్థులకు సాధారణ అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ… ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో, పెద్దలను గౌరవిస్తూ, చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పడుతాయని సూచించారు. కార్యక్రమంలో బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజెప్పాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ కన్నా, బుజ్జమ్మ, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గూటికి చేరిన పీర్జాదిగూడ కాంగ్రెస్,బీజేపీ నాయకులు.

## మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సమక్షంలో చేరిక

మేడిపల్లి,జులై 17(విజన్ ఆంధ్ర) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 3వ డివిజన్ పరిధిలోని బీజేపీ,కాంగ్రెస్ పార్టీ లకు చెందిన సుమారు 20 మంది నాయకులు 3వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోనేటి వెంకట్ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఎదవెల్లి రఘువర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాయిప్రియ నగర్ కాలనీ బీజేపీ నాయకులు అమర్ పటేల్ తో పాటు నాగరాజు రావు, ప్రశాంత్, మహేష్, ఆంజనేయులు పటేల్, సంతోష్, లక్ష్మారెడ్డి, అబ్దుల్, భాస్కర్, శంకర్, అశోక్, రవికాంత్, సునీల్, రామిరెడ్డి, గౌస్ భాయ్, కిషోర్, టింకు, శామ్యూల్, జోసెఫ్, రవితో పాటు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల,బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి,4వ డివిజన్ అధ్యక్షులు యసారం శ్రీనివాస్,2వ డివిజన్ అధ్యక్షులు బాల్ రాజు,3వ డివిజన్ ప్రధాన కార్యదర్శి పింగళి జోగిరెడ్డి, రెండవ డివిజన్ యూత్ అధ్యక్షుడు కిరణ్ నాయక్, 2వ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థికి విజన్ స్కూల్ యాజమాన్యం ఘన సన్మానం

## -మన్యంలో సి ఏ లో ఉత్తీర్ణత పై ప్రశంసలు

వెంకటాపురం (నూగూరు ) జులై 17 (విజన్ ఆంధ్ర ) ములుగు జిల్లా, వెంకటాపురం

మండల కేంద్రానికి చెందిన బిబచ్చు పూర్ణచంద్రరావు (సత్యదేవ మెడికల్స్) కుమారుడైన రాహుల్ గౌతమ్ సి ఏ చార్టర్ అకౌంట్స్ ఫైనల్‌లి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం పట్ల గురువారం విజన్ స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి అయిన బిబచ్చు రాహుల్ గౌతమ్ సి ఏ నుటి వెంకటాపురం సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.అత్యంత క్లిష్టమైన సీపీ చార్టర్ అకౌంట్ పరీక్షల్లో మన్యం నుంచి మొదటి ప్రయత్నం లోనే ఉత్తీర్ణత అయి, మన్యానికే వెలుగు తెచ్చాడని, రాహుల్ ని చూసి ఇంకా చాలామంది సీపీ ఎగ్జామ్ కి చదవడానికి ఇన్స్పిరేషన్ కల్పించాడని, ఇండియాలోనే సివిల్స్ తర్వాత అత్యంత కఠినమైన సీపీ ఫైనల్స్ ఎగ్జామ్స్ మొదటిసారిలోనే ఉత్తీర్ణత, అయినందుకు ఈ సందర్భంగా రాహుల్ ను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



కరస్పాండెంట్ బాహు బాలేంద్రుని రామారావు, రాహుల్ తల్లిదండ్రులు బచ్చు పూర్ణచంద్రరావు- ప్రియాంక, బాబాయ్ రవిచందర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.